SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక  తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 264 | ఎడిటర్ : విక్రం కుమార్ | సోమవారం 02, జూన్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5


# లోతైన పరిశీలన తర్వాతే.. యువ వికాసం

**నేడు ప్రారంభించాల్సిన ప్రక్రియ వాయిదా**

- మంత్రులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం
- 'కాళేశ్వరం'పై విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ నివేదికలపై సమీక్ష
- 5న మంత్రివర్గ సమావేశం.. అందులో ఉద్యోగుల

**జూన్ 01, సమయం న్యూస్, హైదరాబాద్:** రాజీవ్ యువ వికాసానికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలంటూ పెద్ద ఎత్తున వినతులు వచ్చాయని మంత్రులు... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ''పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో.. పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే.. అర్హుల జాబితాలను ప్రకటించాలి. మరింత లోతుగా విశ్లేషించి.. అర్హులను గుర్తించాలి. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దు. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి'' అని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపికైన వారికి ఈనెల 2న మంజూరు పత్రాలు ఇవ్వాలని తొలుత ప్రభుత్వం భావించింది. ఈ మేరకు కేటగిరీ 1, 2లో ఎంపికైన వారికి మంజూరు పత్రాలను సిద్ధం చేసింది. అయితే భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో.. ఈ మంజూరు

తరువాయి 2లో










## వస్తోంది కొత్త ఛాంపియన్

- ఐపీఎల్ ఫైనల్లో పంజాబ్
- క్వాలిఫయర్ 2లో ముంబయిపై విజయం
- శ్రేయస్ అద్భుత ఇన్నింగ్స్

**జూన్ 01, సమయం న్యూస్, అహ్మదాబాద్ :** పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (87 నాటౌట్; 41 బంతుల్లో 5×4, 8×6) చెలరేగిన వేళ ఆ జట్టు ఐపీఎల్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం క్వాలిఫయర్ 2లో 5 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించింది. మొదట ముంబయి 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది.

తరువాయి 2లో

## ముస్లిం ఓట్ల కోసమే..
# సిందూర్‌పై మమత వ్యతిరేకత



- ముర్షిదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమే
- బెంగాల్‌లో అమిత్ షా విమర్శలు

**జూన్ 01, సమయం న్యూస్, కోల్‌కతా:** ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమ బెం గాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. బెంగాల్‌లోని

తరువాయి 2లో

## శాంతికి ముళ్లబాటే!


2లో


- కఠిన డిమాండ్లు పెట్టిన పుతిన్
- అంగీకరించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఉక్రెయిన్‌పై భారీ దాడులు
- రష్యా తీరును తప్పుబడుతున్న పశ్చిమ దేశాలు
- నిష్పత్తో చెలగాటమన్న ట్రంప్
- నేడు మరోసారి చర్చలు

## తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్

- కార్యవర్గాన్ని ప్రకటించిన కవిత

**జూన్ 01, సమయం న్యూస్, బంజారాహిల్స్ :** తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యునైటెడ్ ఫులే ఫ్రంట్ (యూపీఎఫ్) పనిచేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూపీఎఫ్ కార్యవర్గాన్ని ప్రకటించారు. కన్వీనర్‌గా బొల్లా శివశంకర్, కోఆర్డినేటర్‌గా ఆలకుంట హరి, సలహాదారుగా గట్టు రామచంద్రరావుతోపాటు మరో 50 మందిని సహ కన్వీనర్లుగా నియమించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఐక్య పోరాటాల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టిందన్నారు. బీసీల రిజర్వేషన్లు అమల్లోకి వచ్చేంతవరకూ తాము ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టంచేశారు.






# అమరావతి నవ నగరాల్లో బస్టాండ్లు, డిపోలు

- రాయలసీమ, ఉత్తరాంధ్ర, హైదరాబాద్ వైపుల నుంచి బస్సుల కోసం టెర్మినల్స్
- వీటన్నింటికి 165 ఎకరాలు కోరనున్న ఆర్టీసీ

**జూన్ 01, సమయం న్యూస్, అమరావతి:** రాజధాని అమరావతికి మున్ముందు ప్రజల రాకపోకలు పెద్దఎత్తున పెరగనుండటంతో.. అక్కడ ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించేందుకు వీలుగా అవసరమైన రవాణా సదుపాయాలు కల్పించడంపై ఏపీఎస్ఆర్టీసీ దృష్టి పెట్టింది. బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి వీలుగా భూములు కేటాయింపు జరిగేలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, తదితరాలకు సీఆర్‌డీఏ పరిధిలో భూములు కేటాయించారు. బస్టాండ్లు వంటివి ప్రజలకు అందుబాటులో ఉండే చోట నిర్మించాల్సి ఉంటుంది. అందుకే వీటి కోసం ఇప్పటి నుంచే భూములు తీసుకోవాలని ఆర్టీసీ భావిస్తోంది. దీనికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

**3 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్**

దూర ప్రాంతాల నుంచి అమరావతికి రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా మూడు చోట్ల ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ నిర్మించాలని భావిస్తున్నారు. ఉత్తరాంధ్ర, విశాఖ వైపు నుంచి వచ్చే బస్సుల కోసం ఒకటి, రాయలసీమ జిల్లాలు, చెన్నై, బెంగళూరుల వైపు నుంచి వచ్చే బస్సుల కోసం మరొకటి, హైదరాబాద్

తరువాయి 2లో

# రాష్ట్రంలో సైబర్ దోపిడీలు తగ్గాయి!



- రికవరీలో 13 శాతం పెరుగుదల
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడి

**జూన్ 01, సమయం న్యూస్, హైదరాబాద్:** అధిక లాభాల పేరుతో పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్టులు తదితర సైబర్ నేరాల నియంత్రణకు చేస్తున్న కృషి ఫలిస్తోందని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రకటించింది. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది సైబర్ నేరాలు, వాటికి సంబంధించిన ఫిర్యాదులు తగ్గాయని బ్యూరో సంచాలకురాలు శిఖాగోయల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గతేడాది మొదటి నాలుగు నెలల (జనవరిఏప్రిల్)తో పోలిస్తే.. ఈ ఏడాది ఇదే సమయంలో రాష్ట్రంలో ఆర్థికపరమైన నష్టానికి సంబంధించిన ఫిర్యాదులు 11 శాతం తగ్గాయి. సైబర్ నేరాలతో ప్రజలు కోల్పోయిన మొత్తం 19 శాతం తగ్గింది. 2024 చివరి నాలుగు


తరువాయి 2లో

## పోలవరంలో మీనియేచర్ డ్యాం

- అచ్చం.. ప్రధాన డ్యాంను పోలిన విధంగా నిర్మాణం
- గట్టితనం అంచనాకు ఉపయుక్తం

అమరావతి: పోలవరం ప్రాజెక్టులో ఒక మీనియేచర్ డ్యాం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రధాన డ్యాం ఎలా నిర్మిస్తారో సరిగ్గా అదే తరహాలో ప్రాజెక్టుకు సమీపంలో దానిని పోలిన చిన్న

తరువాయి 2లో



epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# ముస్లిం ఓట్ల కోసమే సిందూర్‌పై మమత వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

ముర్షిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కారు అంగీకరించలేదని, వారు వచ్చిఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. ఆదివారం కోల్‌కతాలో భాజపా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**సిందూరం విలువ అర్థమయ్యేలా చెప్పండి**

''ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించడం ద్వారా స్థాయి దిగజార్చుకుని మమత మనదేశ మాతృమూర్తుల్ని, సోదరీమణుల్ని అవమానిస్తున్నారు. ఆమె కోట్లమంది ఆడబిడ్డల భావోద్వేగాలను కించపరిచారు. సిందూరానికి ఉన్న విలువేమిటో ఇలాంటివారికి అర్థమయ్యేలా చెప్పండి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్యమంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశ భద్రతతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కారును కూకటివేళ్లతో పెకిలించడానికి భాజపా శ్రేణులు పాటుపడాలి. బెంగాల్‌లో రాబోయేది భాజపా ప్రభుత్వమే. హింసాత్మక మార్గంలో వెళ్లకుండా ఎన్నికల్లో డిపాజిట్లను దక్కించుకోవడం మమతకు కూడా కష్టం. ఆమె అధికారంలోకి వచ్చాక.. బెంగాల్‌ను అక్రమ చొరబాట్లు, నేరాలు, అవినీతి, అత్యాచారాలు, దాడులకు అడ్డాగా మార్చారు. వందలమంది భాజపా కార్యకర్తలు హత్యకు గురయ్యారు'' అని అమిత్ షా చెప్పారు. సరిహద్దు భద్రత దళం (బీఎస్ఎఫ్) కోసం అవసరమైన భూమిని బెంగాల్ సర్కారు కేటాయిస్తే చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే తృణమూల్ పార్టీ అధికారంలో ఉంటోందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని ఆరోపించారు.

**రూ.2,800 కోట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఆధునికీకరణ**


దేశంలో ఫోరెన్సిక్ ప్రయోగశాలల ఆధునికీకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2,800 కోట్లు వెచ్చించాలని కేంద్రం యోచిస్తున్నట్లు అమిత్ షా చెప్పారు. కేసులను ఛేదించడంలో ఈ ల్యాబ్‌లు అందిస్తున్న సేవలు విలువైనవని కొనియాడారు. కోల్‌కతా శివార్లలో కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు. పేదలకు సత్వర న్యాయం జరగడానికి, కేసులలో అమాయకులు బలికాకుండా చూడడానికి నేరశిక్షా స్మృతుల్లో మార్పులు చేసినట్లు తెలిపారు.

# అమరావతి నవ నగరాల్లో బస్టాండ్లు, డిపోలు

(మొదటిపేజీ తరువాయి)

వైపు నుంచి వచ్చే బస్సుల కోసం ఇంకొటి కలిపి మొత్తం మూడు టెర్మినల్స్ అవసరమని అంచనా వేశారు. అమరావతికి మూడు వైపుల దూర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు.. రాజధాని లోపలి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా టెర్మినల్స్ అందుబాటులోకి తీసుకొస్తారు. ఇక్కడి నుంచి సిటీ బస్సుల్లో రాకపోకలు సాగించేలా చూస్తారు. ఒక్కో టెర్మినల్‌కు 25 ఎకరాలు చొప్పున మూడింటికి కలిపి 75 ఎకరాలు అవసరమని అంచనా వేశారు. మొత్తంగా నవ నగరాల్లోని బస్టాండ్లు, డిపోలు, మూడు ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్‌కు కలిపి 165 ఎకరాలు కోరనున్నారు. ఈ మేరకు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ)కు లేఖ రాయడంతోపాటు, ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆర్టీసీ యాజమాన్యం సిద్ధమైంది.

# రాష్ట్రంలో సైబర్ దోపిడీలు తగ్గాయి!



(మొదటిపేజీ తరువాయి)

* నెలలతో పోలిస్తే.. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ప్రజలు
* కోల్పోయిన మొత్తం 30 శాతం తగ్గింది.
* 2024 మొదటి నాలుగు నెలలతో పోలిస్తే.. ప్రజలు పోగొట్టుకున్న డబ్బు తిరిగి రాబట్టడం (రికవరీ) ఈ ఏడాది 13 శాతం పెరిగింది.
* 1930కి వచ్చిన ఫిర్యాదును స్వీకరించి స్పందించే సమయం 67 నిమిషాల నుంచి 3 నిమిషాలకు తగ్గింది. దీంతో.. సైబర్ నేరగాడు బాధితుడి ఖాతా నుంచి తన ఖాతాలోకి మళ్లించిన డబ్బును తీసుకునే లోపే ఆ లావాదేవీ నిలిపివేయడం సాధ్యమవుతోంది. దీంతో రికవరీ మెరుగుపడుతోంది.
* అరెస్టయిన నిందితుల సంఖ్య 230 నుంచి 626కి పెరగగా.. పీటీ వారెంట్లూ 53 నుంచి 89కి చేరాయి.
* గతేడాది మే నెలతో పోలిస్తే.. ఈ ఏడాది మే నెలలోనూ సైబర్ నేరాలు, ఫిర్యాదుల తగ్గుదల కొనసాగింది.

# మండలి, శాసనసభలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మండలి ఆవరణలో జాతీయ పతాకాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, కోదండరాం తదితరులు పాల్గొన్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వస్తోంది కొత్త ఛాంపియన్

(మొదటిపేజీ తరువాయి)

తిలక్ వర్మ (44; 29 బంతుల్లో 2×4, 2×6), సూర్యకుమార్ యాదవ్ (44; 26 బంతుల్లో 4×4, 3×6), బెయిర్‌స్టో (38; 24 బంతుల్లో 3×4, 2×6), నమన్ ధీర్ (37; 18 బంతుల్లో 7×4) సత్తా చాటారు. శ్రేయస్ అద్వితీయ పోరాటానికి నేహాల్ వధేరా (48; 29 బంతుల్లో 4×4, 2×6) సహకారం తోడు కావడంతో లక్ష్యాన్ని పంజాబ్ 19 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వర్షం వల్ల ఈ మ్యాచ్ ఆరంభం రెండు గంటలకు పైగా ఆలస్యమైంది. ఓవర్లలో ఎలాంటి కోత పెట్టలేదు. శ్రేయస్ పోరాటం: ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (6) త్వరగానే నిష్క్రమించినా ఛేదన ఆరభంలో పంజాబ్ విశ్వాసంతోనే సాగింది. ఇంగ్లిస్ (38; 21 బంతుల్లో 5×4, 2×6) చక్కని షాట్లతో అలరించాడు. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ అయిదో ఓవర్లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు బాదాడు. ప్రియాంశ్ ఆర్య (20) కూడా బ్యాట్ ఝుళిపించాడు. కానీ ఇన్నింగ్స్ జోరుగా సాగుతున్న దశలో అశ్వని బౌలింగ్‌లో అతడు వెనుదిరిగాడు. ఆరో ఓవర్లో అతడు నిష్క్రమించేటప్పటికి పంజాబ్ స్కోరు 55. ఎనిమిదో ఓవర్లో ఇంగ్లిస్ కూడా ఔటైనా.. శ్రేయస్, నేహాల్ వధేరా చక్కని బ్యాటింగ్‌తో పంజాబ్‌ను రేసులో నిలిపారు. ధాటైన బ్యాటింగ్‌తో సాధించాల్సిన రన్‌రేట్‌ను అదుపులో ఉంచారు. హార్దిక్ బౌలింగ్‌లో వధేరా సిక్స్, ఫోర్ బాదగా.. టాప్లీ ఓవర్లో శ్రేయస్ వరుసగా మూడు సిక్స్‌లు దంచేశాడు. 15 ఓవర్లకు 147/3తో పంజాబ్ గెలుపు పై కన్నేసింది. తర్వాతి ఓవర్లో వధేరా ఔటైనా, 17వ ఓవర్లో శశాంక్ రనౌటైనా శ్రేయస్ అదిరే బ్యాటింగ్‌ను కొనసాగించడంతో పంజాబ్ లక్ష్యం దిశగా సాగింది. 18వ ఓవర్లో బుమ్రా సూపర్ యార్కర్‌ను శ్రేయస్.. బౌండరీకి తరలించిన తీరు అద్భుతం. ఆఖరి రెండు ఓవర్లలో పంజాబ్‌కు 23 పరుగులు అవసరమయ్యాయి. కానీ కళ్లు చెదిరే బ్యాటింగ్‌ను కొనసాగించిన శ్రేయస్.. ఆరు బంతుల్లోనే పని పూర్తి చేశాడు. అశ్వని వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్లో నాలుగు సిక్స్‌లతో పంజాబ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ముంబయి ధనాధన్: వర్ష వాతావరణంలో అంతకుముందు పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ముంబయి ఓపెనర్ బెయిర్‌స్టో మరోసారి అదరగొట్టాడు. ధనాధన్ ఇన్నింగ్స్ ఆడిన అతడు.. ఆ జట్టుకు బలమైన పునాది వేశాడు. అయితే గత మ్యాచ్‌లో చెలరేగిపోయిన మరో ఓపెనర్ రోహిత్ శర్మ (8) మాత్రం ఈసారి త్వరగానే ఔటయ్యాడు. రోహిత్ నిష్క్రమణ బెయిర్‌స్టోపై ఎలాంటి ప్రభావం చూపలేదు. అతడు ఎటాకింగ్ గేమ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. పవర్‌ప్లే ముగిసేసరికి ముంబయి 65/1తో నిలిచింది. అయితే ఏడో ఓవర్లో ప్రమాదకర బెయిర్‌స్టోను ఔట్ చేయడం ద్వారా పంజాబ్‌కు వైశాఖ్ ఊరటనిచ్చాడు. కానీ తిలక్ వర్మ చక్కని షాట్లతో వైశాఖ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్.. చాహల్ ఓవర్లో సూర్యకుమార్ సిక్స్, ఫోర్ బాదడంతో 10 ఓవర్లు ముగిసేసరికి ముంబయి 102/2తో బలమైన స్థితిలో నిలిచింది. బ్యాటర్ల మెరుపులు కొనసాగడంతో 14వ ఓవర్లో 142/2తో ముంబయి భారీ స్కోరుపై కన్నేసింది. కానీ పరిస్థితి ప్రమాదకరంగా మారిన దశలో అదే స్కోరు వద్ద జోరుమీదున్న ఆటగాళ్లిద్దరినీ ఔట్ చేసి ఊపిరిపీల్చుకుంది పంజాబ్. సూర్యను చాహల్, తిలక్‌ను జేమీసన్ వెనక్కి పంపారు. సూర్య, తిలక్ జంట మూడో వికెట్‌కు 42 బంతుల్లోనే 72 పరుగులు జోడించింది. అయితే నమన్ ధీర్ చెలరేగడంతో ఆఖరి అయిదు ఓవర్లలో ముంబయి 57 పరుగులు రాబట్టగలిగింది. ముంబయి ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి) వైశాఖ్ (బి) స్టాయినిస్ 8; బెయిర్‌స్టో (సి) ఇంగ్లిస్ (బి) వైశాఖ్ 38; తిలక్ వర్మ (సి) ప్రియాంశ్ (బి) జేమీసన్ 44; సూర్యకుమార్ యాదవ్ (సి) వధేరా (బి) చాహల్ 44; హార్దిక్ పాండ్య (సి) ఇంగ్లిస్ (బి) అజ్మతుల్లా 15; నమన్ ధీర్ (సి) స్టాయినిస్ (బి) అజ్మతుల్లా 37; రాజ్ బవా నాటౌట్ 8; మిచెల్ శాంట్నర్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 9

* మొత్తం: (20 ఓవర్లలో 6 వికెట్లకు) 203;
* వికెట్ల పతనం: 119, 270, 3142, 4142, 5180, 6197;
* బౌలింగ్: అర్షదీప్ సింగ్ 40440; జేమీసన్ 40301; స్టాయినిస్ 10 141; అజ్మతుల్లా 40432; వైశాఖ్ 30301; చాహల్ 40391
* పంజాబ్ ఇన్నింగ్స్: ప్రియాంశ్ (సి) హార్దిక్ (బి) అశ్వనికుమార్ 20; ప్రభ్‌సిమ్రన్ (సి) టాప్లీ (బి) బౌల్ట్ 6; ఇంగ్లిస్ (సి) బెయిర్‌స్టో (బి) హార్దిక్ 38; శ్రేయస్ నాటౌట్ 87; వధేరా (సి) శాంట్నర్ (బి) అశ్వనికుమార్ 48; శశాంక్ రనౌట్ 2; స్టాయినిస్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 4;
* మొత్తం: (19 ఓవర్లలో 5 వికెట్లకు) 207;
* వికెట్ల పతనం: 113, 255, 372, 4156, 5169;
* బౌలింగ్: బౌల్ట్ 40381; టాప్లీ 30 400; బుమ్రా 40400; అశ్వని కుమార్ 40552; శాంట్నర్ 2015 0; హార్దిక్ 20191

# లోతైన పరిశీలన తర్వాతే.. యువ వికాసం

(మొదటిపేజీ తరువాయి)

పత్రాల జారీ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని, ఈ నెల 5న మంత్రివర్గ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని తాజాగా మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ నిర్వహించిన భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మినహా మిగిలిన మంత్రులంతా హాజరయ్యారు. బుధవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులందరికీ విందు ఇచ్చిన.. కొద్దిరోజుల్లోనే మరోసారి మంత్రివర్గ సహచరులతో ఆదివారం భేటీ అయ్యారు.

* **ఉద్యోగుల సమస్యలపై కమిటీ నివేదిక గురించి వివరించిన భట్టి**

గత నెల 29, 30 తేదీలలో అన్ని జిల్లాల్లో పర్యటించిన మంత్రులు రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సదస్సులు, వానా కాలం పంటల సాగు సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ ఏర్పాట్లతో పాటు ఈ అంశాలపై జిల్లాల వారీగా అధికారులు తయారు చేసిన నివేదికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంత్రులు అభినందించారు. రేషన్ కార్డులు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విజిలెన్స్, ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికలపైనా చర్చించినట్లు తెలిసింది.

# పోలవరంలో మీనియేచర్ డ్యాం

(మొదటిపేజీ తరువాయి)

(మీనియేచర్) డ్యాంను నిర్మిస్తారు. విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఇందుకు సంసిద్ధమయ్యారు. ఒకవైపు పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రెండు గ్యాప్‌లుగా ప్రధాన డ్యాం నిర్మించాల్సి ఉంది. గ్యాప్ 2లో ప్రధాన డ్యాం నిర్మాణానికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుంది. గ్యాప్ 1లో ప్రధాన డ్యాం నిర్మాణానికి అంతా సిద్ధమైంది. ఆకృతులు సిద్ధమయ్యాయి. వాటిని పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారా కేంద్ర జలసంఘానికి సమర్పిస్తారు. రెండో గ్యాప్‌లో ప్రధాన డ్యాం నిర్మాణం ఈ ఏడాది నవంబరు నుంచి ప్రారంభించాలనే ఆలోచన ఉన్నా మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రధాన డ్యాం.. గ్యాప్ 1లో 540 మీటర్లు, గ్యాప్ 2లో 1,750 మీటర్లు నిర్మించాలి. 45.72 మీటర్ల ఎత్తుకు ఈ డ్యాం నిర్మిస్తారు. ఈ నేపథ్యంలో ప్రధాన డ్యాం ఎలా నిర్మిస్తారో అచ్చం అదే మెటీరియల్ వాడుతూ ముందుగా ఒక మోడల్ డ్యాం నిర్మించి దాని పటిష్ఠత, ఎన్ని సార్లు రోలింగు చేస్తే అనుకున్న గట్టితనం వస్తుంది? వంటి అంశాలను తేల్చాలని విదేశీ నిపుణుల బృందం సిఫార్సు చేసింది. విదేశాల్లో ఏ పనులు చేసినా తొలుత ఇలా నమూనాగా చేసి, దానిని పరీక్షించి ఆ ఫలితాల ఆధారంగా ముందుకు సాగుతారు. ప్రస్తుతం ఆఫ్రి ఆకృతుల సంస్థతో పాటు విదేశీ నిపుణులూ ఈ మోడల్ డ్యాంను నిర్మించాలని పేర్కొన్నారు.

**ఇవీ కొలతలు**

పోలవరం గ్యాప్ 2 ప్రధాన డ్యాం దిగువనే ఈ మోడల్ డ్యాం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. మొత్తం 35 మీటర్ల పొడవు, 50 మీటర్ల వెడల్పు, 3 మీటర్ల ఎత్తుతో ఈ మీనియేచర్ నిర్మాణం చేపడుతున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణంలో ఆకృతుల ప్రకారం ఏ మెటీరియల్ ఎంత మేర వాడుతున్నారో ఇక్కడా అదే తరహాలో వినియోగించనున్నారు. నల్ల మట్టి, రాళ్లు, ఇసుక, ఇతర మెటీరియల్ ఇందులో నింపుతారు. రోలింగు చేస్తారు. ఈ నిర్మాణానికి మూడు వారాల సమయం పడుతుంది. ఈ మీనియేచర్ నిర్మాణం వల్ల ఎదురయ్యే అనుభవాలతో డ్యాం గట్టితనాన్ని పసిగట్టవచ్చని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. మే చివరి వారం నుంచే వర్షాలు ప్రారంభం కావడంతో ఈ పనులకు కొంత అంతరాయం కలుగుతోంది. గ్యాప్ 1 ప్రధాన డ్యాం నిర్మాణానికి సూత్రప్రాయ ఆమోదం లభించినా డిజైన్లు ఖరారు కావాల్సి ఉంది. మోడల్ డ్యాం నిర్మించి అధ్యయనం చేసి ఆ తర్వాతే అడుగులు ముందుకు వేయాల్సి ఉంటుంది.



# శాంతికి ముళ్లబాటే!

మాస్కో: శాంతి స్థాపనలోనూ తన మాటే నెగ్గేలా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్‌తో శాంతి చర్చల కోసం.. రాజీలేని డిమాండ్లు పెడుతున్నారు. అంతేకాకుండా వాటిని అంగీకరింపజేసేందుకు ఉక్రెయిన్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. దాని ద్వారా తనదే పైచేయి అయ్యేలా స్పష్టమైన సందేశం పంపుతున్నారు. మరోవైపు ఈ చర్యలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేయకుండా.. ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ట్రంప్ దౌత్యానికి మద్దతు పలుకుతూనే శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని సంకేతాలను పంపుతున్నారు. అయితే పుతిన్ షరతులను ఉక్రెయిన్‌తోపాటు పశ్చిమ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో సోమవారం మరోసారి శాంతి చర్చలు జరగనున్న నేపథ్యంలో పుతిన్ షరతులు తెరపైకి వచ్చాయి.

**'చెడంటే ప్రపంచ యుద్ధమా?'**

ట్రంప్ వాదనను మాజీ అధ్యక్షుడు, పుతిన్ భద్రతా మండలి ఉప అధిపతి అయిన దిమిత్రి మెద్వెదెవ్ ఖండించారు. 'నిజంగా చెడు అంటే నాకు తెలిసింది మూడో ప్రపంచ యుద్ధమే. ట్రంప్ దీనిని అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో పుతిన్ మైండ్‌గేమ్ ఆడుతున్నారని, ఇద్దరూ ఒకరినొకరు బాగా అర్థం చేసుకుంటారని భావిస్తున్నారని లుక్యనోవ్ అనే విశ్లేషకుడు అభిప్రాయపడ్డారు. తనతో సంభాషించే ట్రంప్‌నకు ఇది పెద్ద ప్రాధాన్యాంశం కాదని, ఏదో ఒక విధంగా దీనిని వదిలించుకోవాలనే దృష్టితో ఆయన ఉన్నారనే కోణంలోనే పుతిన్ ఎత్తుగడలుంటాయని వివరించారు.

* **ఆంక్షలు విధించాల్సిందేనంటున్న ఐరోపా దేశాలు**

కాల్పుల విరమణకు పుతిన్ అంగీకరించేలా రష్యాపై కఠిన ఆంక్షలను విధించాలని ట్రంప్‌ను ఐరోపా దేశాలు కోరుతున్నాయి. అసలు ఈ యుద్ధం నుంచి అమెరికా దూరం జరుగుతుందేమోనని అవి భయపడుతున్నాయి. ఒకవేళ అమెరికా సైనిక సాయాన్ని ఆపితే ఉక్రెయిన్ పోరాట పటిమ బాగా దెబ్బతింటుందనేది వాటి ఆలోచనగా ఉంది.

* **పెరుగుతున్న రష్యా ఒత్తిడి**

ఉక్రెయిన్‌ను ఇప్పటికే ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా చేసే క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. 1,000 కిలోమీటర్ల సరిహద్దు పరిధిలో ఆయుధాల్లేని ఉక్రెయిన్ దళాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఇప్పటికే డొనెట్స్క్ ప్రాంతంపై ఆధిపత్యం చెలాయిస్తున్న రష్యా.. ఈశాన్యంలోని సుమీ, ఖార్కివ్‌లపై తీవ్ర దాడులు చేస్తోంది. దీనిని బఫర్ జోన్‌గా చేస్తానని పుతిన్ ఇప్పటికే హామీ ఇచ్చారు.

* **మరిన్ని ప్రాంతాల ఆక్రమణ**

వచ్చే వేసవిలో మరిన్ని ప్రాంతాలపై దాడులకు రష్యా సిద్ధమవుతోంది. వాటిని ఆక్రమించుకోవడం ద్వారా శాంతి చర్చలకు మరిన్ని కఠిన నిబంధనలు పెట్టనుంది. కాలక్రమంలో ఉక్రెయిన్‌పై మరింత ఆధిపత్యం సాధించవచ్చని రష్యా ఆలోచిస్తోంది. చర్చల నుంచి వైదొలగుతానని ట్రంప్ హెచ్చరించడంతో దాడులు తీవ్రం చేయవచ్చని భావిస్తోంది.

* **పుతిన్ షరతులివే..**

డొనెట్స్క్, లుహాన్స్క్, జపోజరియా, ఖేర్సన్ నుంచి ఉక్రెయిన్ దళాలు వైదొలగాలి. (2022 సెప్టెంబరు నుంచి ఈ ప్రాంతాల్లో రష్యా తిష్ట వేసింది. అయితే పూర్తి పట్టు సాధించలేకపోయింది.




## సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవం

అంబర్ పేట,జూన్,1(సమయం న్యూస్) : ఎల్వీ ప్రసాద్ ఫిలిం ల్యాబ్ బంజారాహిల్స్ లో శనివారము జరిగిన సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రముఖుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ నటుడు మురళీమోహన్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు కాలేరు నరేష్.



తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజోత్సవవేడుకల సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ లో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలేరు సురేష్ ను సత్కరించిన జర్నలిస్టు ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షులు అల్లం నారాయణ, తెలంగాణ జర్నలిస్టు ఫోరం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతీ సాగర్, ఉపాధ్యక్షులు ముత్తయ్య గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యదర్శి రమణ, ప్రతినిధి రమేష్ హజారి తదితరులు

*- అంబర్ పేట, (సమయం న్యూస్)*



## మర్యాద పూర్వకంగ రాజశేఖర్ రెడ్డి ని కాలేసిన నేరేడ్మెట్ డివిజన్ వాసులు

మేడ్చల్ మల్కాజిగిరి జూన్1 సమయం న్యూస్ : నేరెడ్ మెట్ డివిజన్ ఈ రోజు నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని ఆర్ కే పురం ఆఫీసర్స్ కాలనీవాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆర్కే నగర్ ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ, సిసి , బి.టి రోడ్లు, పార్క్ డెవలప్మెంట్ , డ్రైనేజీ సమస్యలతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేగారికి ఆర్కే నగర్ ఆఫీసర్ కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు . అందుకుగాను ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారుల తో మాట్లాడి ఆర్కే నగర్ ఆఫీసర్స్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే నగర్ ఆఫీసర్స్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ఆర్ మహాపాత్ర, డీకే సింగ్, రమేష్ యాదవ్, సునీల్ జా,అబిజిత్ భట్టాచార్య, గౌరీ ప్రియ, తిరుమల్ నరేందర్ శర్మ, ఎస్. కే. యాదవ్, గోవింద్, లక్ష్మణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట మండలం గోయిడి గ్రామంలో రేషన్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, జీసీసీ చైర్మన్ రామారావు,సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మండగి విశ్వనాధం, నిమ్మక చంద్రశేఖర్, సవర సంతోష్, ఇమరక ప్రసాద్,శ్రీకాంత్,వూయక శ్రీను,అప్పారావు, జనసేన నాయకులు కోటి, మరియు సీతంపేట మండల వివిధ హోదాలో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు, వివిధ శాఖలకు సంధించిన అధికారులు పాల్గొన్నారు.

*- సీతంపేట, జూన్ 1: (సమయం న్యూస్)*

### ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పిస్తూ

# "ప్రణీత్ ఫ్లోరా"ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ జూన్1 సమయం న్యూస్ : ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని "ప్రణీత్ ఫ్లోరా" లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడంతా పంపులు తిరిగి ఉండడం.



వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కనిపిస్తామని అన్నారు. అదే విధంగా ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం ర్యాలీ

*మహబూబాబాద్, జూన్01 ( సమయం న్యూస్) : ఫిట్ ఇండియా లో భాగంగా జూన్ 2 అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా సైకిల్ ర్యాలీనీ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగిన ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ సైక్లింగ్ వలన శరీరానికి అందం, ఆరోగ్య పటుత్వం లభిస్తుందని, సైకిల్ తొక్కడం వలన స్ట్రెస్ నుంచి విడుదల పొందుతారని, కాలుష్యరాహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ కుమార్ స్వామి తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పారిశ్రామిక వాడలో వాహనాలకు దారేది

* **రోడ్డుపైనే పార్కింగ్ తో వాహనదారుల ఇక్కట్లు**

గుమ్మడిదల ,జూన్ 1, సమయం న్యూస్ : పారిశ్రామికవాడలో రోడ్డుకు ఇరువైపులా భారీ వాహనాలను పార్కింగ్ చేయడంతో, రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు దారి లేని పరిస్థితి నెలకొంది.ఈ సంఘటన గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో గల బొంతపల్లి పారిశ్రామికవాడలో చోటు చేసుకుంది. పరిశ్రమలకు వస్తున్న వాహనాలకు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారని అటువైపు ప్రయాణిస్తున్న వాహన దారులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వందల



సంఖ్యలో వాహనాలు పరిశ్రమలకు వస్తూ ఉంటాయని, వాటికి సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించడంలో పరిశ్రమల యజమానులు విఫలమయ్యారని వాహనదారులు ఆరోపించారు. ప్రముఖ శైవ క్షేత్రమైన బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయానికి ఇదే దారి కావడంతో, భక్తులు అనేకమంది ఈ క్షేత్రానికి రావడం జరుగుతుంది. పరిశ్రమలకు వచ్చిన భారీ వాహనాలను రోడ్డుకు అడ్డంగా పార్కింగ్ చేయడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయని ప్రయాణికులు అంటున్నారు. సంబంధిత అధికారులు పరిశ్రమ యాజమాన్యాలపై, వాహనదారులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కునే దిశగా పరిశ్రమల యజమానులు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# కళింగ భవన్ లో ఘనంగా జరిగిన బీసీల రాష్ట్ర స్థాయి సమావేశం

* **బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**
* **బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి**
* **దేశవ్యాప్త కులగణన కాదు ముందు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించండి**
* **బీసీలు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి**
* **వచ్చే ఎన్నికల నాటికి బీసీలు రాజకీయ శక్తిగా ఏర్పడి అధికారాన్ని శాసిస్తాం**
* **దేశవ్యాప్త కులగలను కోసం త్వరలోనే ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం**
* **దేశవ్యాప్తంగా జరిగే కులగనన కోసం జరిగిన పోరాటం విజయం బీసీలదే**
* **బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్**

హైదరాబాద్, జూన్ 01(సమయం న్యూస్) : బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర



ప్రభుత్వంపై ఉత్తిరిపించడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కలింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు చేసిన పోరాటం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపడతామని ప్రకటించడం అభినందనీయమని కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తలాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వం ని బీసీలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ రిజర్వేషన్ సభ్యులను రాష్ట్రపతికి పంపి రెండు నెలలుగా కావోస్తున్న ఇప్పటికీ అధిగతి లేదని ఎప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పిఎం నరేంద్ర మోడీపై ఒత్తిడి పెంచాలని బీసీ రిజర్వేషన్లు సాధించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వంపై తోత్తిడిపించడానికి జులై రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, త్వరలోనే తమిళనాడు బీహార్, గోవా, యూపీ, రాష్ట్రాలు పర్యటించి కులగలను అమలు చేసే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని ఆయన ప్రకటించారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా చైతన్యం చేయడానికి జూన్ జూలై రెండు నెలల్లో రాష్ట్రంలోని 33 జిల్లాలు పర్యటించి సభలో సమాచారం ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు బీసీలు రాయితీలతో రాజీ పడకుండా రాజకీయ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీల పోరాటం రాజకీయ పోరాటంగా మార్చి వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం దక్కేలా కృషి చేస్తామని బీసీ సీఎం లక్ష్యంగా బీసీలు పనిచేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. 33 జిల్లాల నుండి బీసీ సీన్లు భారీ ఎత్తున పాల్గొన్నారు సభకు ప్రారంభానికి ముందు మహాత్మ జ్యోతిబాపూలే కు చార్జీల శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పహల్గాం లో మరణించిన వారికి, యుద్ధంలో మరణించిన సైనికులకు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేసింది. కాగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన పోరాటం తోనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి దేశ వ్యాప్త కులగణన చేస్తామని ప్రకటించిఎందని ఈ ఘనత జాజుల శ్రీనివాస్ గౌడ్ కే దక్కిందని ఈ సందర్భంగా బిసి శ్రేణులు జాజుల శ్రీనివాస్ ను ఘనంగా గజమాలతో సన్మానించారు ఈ సమావేశంలో 10 తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన 42% బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి తమిళనాడు రాష్ట్రతరాలో 9వ షెడ్యూల్లో చేర్చాలి వచ్చే జనాభా లెక్కల తో పాటు దేశవ్యాప్తంగా సమగ్ర కులగన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు ఆలస్యంగా నైనా బీసీల పోరాటానికి స్పందించి సానుకూడా నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# జూన్ 2 అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

* **"స్లాట్" తో పెరిగిన రిజిస్ట్రేషన్లు**
* **రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా**
* **రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ జూన్01(సమయం న్యూస్,): రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్‌బాట్ మేధ 8247623578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు. ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు. గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్‌బాట్ మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్ లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు. ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయింత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్‌లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

## గ్రామా గ్రామాన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

పెద్దపల్లి జూన్1(సమయం న్యూస్) : పెద్దపల్లి జిల్లాలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ వానాకాలం లో "నాణ్యమైన విత్తనంరైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా లోనే 206 రెవిన్యూ గ్రామములలో ప్రతి రెవిన్యూ గ్రామానికి ముగ్గురు రైతులు చొప్పున రైతులను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కునారము వ్యవసాయ పరిశోధన స్థానం నుండి వరి విత్తనాలు మరియు పెసర విత్తనాలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం జూన్ రెండవ తేదీన లాంఛనంగా జిల్లా కలెక్టర్ గారు మరియు స్థానిక శాసన సభ్యులు ప్రారంభిస్తారు. తదుపరి జూన్ మూడవ తేదీన రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖా ఎంపిక చేసిన పతి గ్రామం లోని ముగ్గురు రైతులకు విత్తన సంచులను రైతు దగ్గర యాబై రూపాయలు తీసుకొని ఇవ్వడం జరుగుతుంది. ఈ రైతులకు పంట కాలం లో శాస్రవేత్తల ద్వారా సల హాలు సూచనలు ఇవ్వబడతాయి. ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడం జరుగుతుంది.



## మలక్ పేట్ లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండ డ్రైనేజీ మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలి

* **కమిషనర్ ఆర్ వి కర్ణన్**

హైదరాబాద్ జూన్ 01( సమయం న్యూస్): మలక్ పేట్ లో డ్రైనేజీ ఓవర్ ఫ్లో తో ట్రాఫిక్ జామ్ నివారణకు జలమండలి జీ హెచ్ ఎం సి సంయుక్తంగా చేపట్టిన పనులను ఆదివారం కమిషనర్ ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. ఆదివారం క్షేత్ర స్థాయిలో పర్యటించి కమిషనర్ పలు పనులను పర్యటించారు. నెక్లెస్ రోడ్డు రైల్వే స్టేషన్ నుండి కుందన్ బాగ్ వరకు చేపట్టే ఆర్ డి పి పనులను పరిశీలించి పక్రియను పూర్తిచేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. మలక్ పేట్ లో ట్రాఫిక్ జామ్ నివారణకు రాత్రి సమయం లో చేపట్టుతున్న డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి వీలైనంత తొందరగాం పనిని పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. పని పురోగతి పై ఎస్ సి మహేశ్వర్ రెడ్డి నీ కమీషనర్ వివరణ కోరగా ప్రస్తుతం తాత్కాలికంగా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేదని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి శాస్వత పరిష్కారం చేస్తే భవిష్యత్ లో కూడా సమస్యా రాదని ఎస్ ఈ, సి ఈ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెన్ మెటీరియల్ పెంచి రౌండ్ ది క్లాక్ పనులు చేసి సాధ్యమైనంత తొందరగా పూర్తయ్యే విధంగా చర్యలుతీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. రాత్రే సమయంలో పనులను చేపట్టిన పక్షంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని వారికి కమీషనర్ సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట మెయింటెనెన్స్ సి ఈ సహదేవ్ రత్నాకర్ జోనల్ ఎస్ ఈ మహేశ్వర రెడ్డి ఈ ఈ లు ఇంజనీరింగ్ అధికారులు జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు..







# ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు ఉద్బోధ

ఖమ్మం జూన్01( సమయం న్యూస్) : ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ 2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుధీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటేడూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## సోమవారం జూన్ 2 ప్రజావాణి వాయిదా

* **జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్**

హైదరాబాద్ జూన్01: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా జూన్ 02 సోమవారం ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జి హెచ్ ఎం సి హెడ్ ఆఫీస్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జూన్ 02 సోమవారం నిర్వహించే ప్రజావాణి వాయిదా వేసినట్లు ఆ తర్వాత జరిగే ప్రజా వాణి యధావిధిగా జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గ్రేటర్ ప్రజలందరూ గమనించి సహకరించాలనీ కమిషనర్ కోరారు.

# సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి

* **నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**


హైదరాబాద్ : జూన్ 01(సమయం న్యూస్) : సీనియర్ జర్నలిస్టు,పాత్రికేయం దినపత్రిక ఎడిటర్ పెంటూకర్ శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు పాతికేళ్ళుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పని చేసిన శ్రీనివాస్ గత కొంతకాలంగా సొంత పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ వయసు 54 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు. శ్రీనివాస్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు. ఆదివారం మల్కాజిగిరిలోని గౌతం నగర్ గల ఆయన నివాసం వద్ద శ్రీనివాస్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య శ్రీనివాస్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ





ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జర్నలిస్టుగా ఎంతో నైపుణ్యంతో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఆరు నెలల క్రితం హఠాత్తుగా స్పృహ కోల్పోయి పడిపోయారు. రక్తహీనత కరణంగా శ్రీనివాస్ అనారోగ్యం క్షణించిందని, వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదని, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి చనిపోయారని కుటుంబసభ్యులు చెప్పారు. జర్నలిజమే ఊపిరిగా అదే వృత్తిని నమ్ముకుని దాదాపు పాతిళ్లుగా వివిధ పత్రికల్లో పని చేసి, ప్రస్తుతం తన సొంత పత్రిక 'పాత్రికేయం' దిన పత్రికను నడుపుతున్నారు. శ్రీనివాస్ అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. పాతికేళ్ళుగా కలాన్ని నమ్ముకొని జర్నలిస్టుగానే కొనసాగిన శ్రీనివాస్ జీవితంల అనేక కష్టాలమయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తన వృత్తిని, సొంత పత్రికను నిరంతరంగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందించారని మామిడి సోమయ్య తెలిపారు. శ్రీనివాస్ అకాల మరణం చాలా బాధాకరని పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మామిడి సోమయ్యతో పాటు జర్నలిస్టులు పద్మారావు,యువశక్తి కృష్ణారెడ్డి, న్యూస్ భూమ్ మూర్తి, తెలుగు భావుట సత్యం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు శ్రీనివాస్ బౌతిక కాయానికి నివాళులర్పించారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి పాతికేళ్ళుగా జర్నలిస్టుగా పని చేసి అనారోగ్యంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయమని, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. చాలాకాలం వివిధ పత్రికల్లో పని చేసి సొంత పత్రికను నడుపుతున్న శ్రీనివాస్ ఇన్నేళ్ళు ఏమీ సంపాదించుకోలేదని, పైగా పత్రిక నిర్వహణ కోసం తన సొంతింటిని అమ్ముకుని అద్దె ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. సమాజం కోసం జర్నలిస్టుగా అంకిత భావంతో పని చేసిన శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.



## ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం

అంబర్ పేట, జూన్1(సమయం న్యూస్) : అంబర్ పేట ప్రేమ్ నగర్ లో ఎడ్ల సులోచన అనీల్ కుమార్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 12 వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ నరసయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో తిరుపతి గుప్తా, పవన్ కుమార్, ప్రసాద్ ,శివ ,అనూష్ సాయి తదితరులు పాల్గొన్నారు

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక






## అక్రమ ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న ఎమ్మార్వో

బోధన్ డివిజన్, కోటగిరి మండలం, జూన్ 1, సమయం న్యూస్ : నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మాఫియాపై అధికారులు గట్టి బాట పడుతున్నారు. బోధన్ డివిజన్, బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని కోటగిరి మండల కేంద్రంలో, ఆదివారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఎమ్ఆర్ఓ గంగాధర్ స్వయంగా తనిఖీ చేసి పట్టుకున్నారు. ఈ ట్రాక్టర్లు ఎటువంటి లాజిస్టిక్ డాక్యుమెంట్లు లేకుండా, రవాణా పరిమిషన్ లేకుండానే ఇసుకను తరలిస్తున్నట్టు గుర్తించారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ జరిగిన ఈ అక్రమ రవాణాపై గంగాధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎంతటి వారైనా నిర్వహిస్తే, ఉపేక్షించేది లేదు. చట్టం పట్ల కట్టుబాటుగా వ్యవహరిస్తాం. తప్పుదారులను శిక్షించడంలో ఏ మాత్రం వెనుకడుగు వేయం," అని ఆయన హెచ్చరించారు. పట్టుబడిన ఇసుకతో కూడిన ట్రాక్టర్లను కోటగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో ప్రాంతీయంగా అక్రమ ఇసుక రవాణాపై భద్రతా యంత్రాంగం మరింత చురుగ్గా వ్యవహరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజలకు విజ్ఞప్తి: అధికారులు ప్రజలను హెచ్చరిస్తూ, అక్రమ రవాణా గురించి సమాచారం అందిస్తే గోప్యతను కాపాడుతూ తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం

* **కీలక అంశాలను చర్చించాలని నిర్ణయం**

ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు.



## తెలంగాణ భవన్ లో ఏర్పాట్లను పరిశీలించిన శాసన మండలి ప్రతిపక్షనేత

హైదరాబాద్ జూన్ 01 (సమయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ భవన్ లో ఏర్పాట్లను పరిశీలించిన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి గారు, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ గారు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేందర్ గారు తదితరులు..

## జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వేడుకల నిర్వహణ
రాష్ట్ర ప్రోహిబిషన్&ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖా మంత్రి శ్రీ జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా జాతీయ పతాకం ఆవిష్కరణ
ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ జూన్ 01( సమయం న్యూస్) : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కార్యాలయం) లో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కు సంబంధించి స్టేజి,సీటింగ్ ఏర్పాట్లు, వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాట్లు చేసిన స్టాల్స్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించి అధికారులకు సూxచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి గా రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణా రావు ఉదయం 9 గంటలకు అమరవీరుల స్మారక స్థూపం, ఆర్ & బి అతిథి గృహం, మహబూబ్ నగర్ వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబ్ నగర్ వద్ద మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9.40 గంటలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంత్రి సందేశం ఉంటుందని అన్నారు . ఉదయం 10 గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 1020 గంటలకు విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు స్టాల్స్ సందర్శన, ఉదయం కార్యక్రమ ముగింపు, తదుపరి తేనీటి విందు వుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.







## "మనం సైతం దేశం కోసం" నినాదంతో బోధన్‌లో తిరంగా ర్యాలీ

బోధన్ పట్టణం, జూన్ 1, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో జూన్ 1 ఆదివారం రోజున దేశ భద్రత పట్ల ప్రజల ఐక్యతను చాటేందుకు, "మనం సైతం దేశం కోసం" అనే నినాదంతో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ - బోధన్ శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం బోధన్ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ తిరంగా ర్యాలీలో కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీకి నేపథ్యం ఇటీవల కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడికి భారత సైన్యం విజయవంతంగా ప్రతిగా చేపట్టిన "ఆపరేషన్ సిందూర్". ఈ ఆపరేషన్ విజయాన్ని గర్వంగా స్మరించుకుంటూ, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు నిలబడాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ ఈ ర్యాలీకి ఆకర్షణగా నిలిచింది. కుల మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా పలు స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళలు, విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో పాల్గొనడం విశేషం. ర్యాలీ ముగింపున అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న 101 అడుగుల జాతీయ పతాకం వద్ద సభా వేదిక ఏర్పాటు చేసి, ఆపరేషన్ సిందూర్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అమరులైన సైనికులకు రెండు నిమిషాల మౌనం పాటించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. అలాగే భారత సైన్యంలో పనిచేసే ఉద్యోగంలో విరమణ పొందిన సైనికులను ఘనంగా సన్మానించుకున్నారు. దేశ భద్రతలో సివిలియన్ భాగస్వామ్యం పెరగాలన్న ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శైలేష్ కుమార్, జిల్లా కౌన్సిల్ నంబర్ కందగట్ల రామచందర్, బోధన్ పట్టణ మండలాల అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, సిర్ప సుదర్శన్, రావుభా గంగాధర్, కోలా ఇంద్రకరణ్, త్యాగ క్యాతం యోగేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు మాసిని వినోద్, మిద్దెల రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్, కమిటీ ప్రతినిధులు యోగిరాజ్ వైద్య, జుగ్రిగల రవీందర్, ఇస్కాన్ ప్రతినిధులు అశోక్ ప్రభుజీ, ఏకచక్ర సేవా సమితి సభ్యులు అంకు మహేష్, యార్లగడ్డ శ్రీనివాస్, తదితర ప్రముఖులు, మహిళలు, చిన్నారులు, బిజెపి నియోజకవర్గంలోని ప్రముఖులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు, ఇతర రాజకీయ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

* **సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వేడుకల నిర్వహణ**
* **రాష్ట్ర ప్రోహిబిషన్&ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖా మంత్రి శ్రీ జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా జాతీయ పతాకం ఆవిష్కరణ**
* **ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్ జూన్ 01( సమయం న్యూస్) : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కార్యాలయం) లో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కు సంబంధించి స్టేజి,సీటింగ్ ఏర్పాట్లు, వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాట్లు చేసిన స్టాల్స్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించి అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి గా రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణా రావు ఉదయం 9 గంటలకు అమరవీరుల స్మారక స్థూపం, ఆర్ & బి అతిథి గృహం, మహబూబ్ నగర్ వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబ్ నగర్ వద్ద మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9.40 గంటలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంత్రి సందేశం ఉంటుందని అన్నారు . ఉదయం 10 గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 1020 గంటలకు విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు స్టాల్స్ సందర్శన, ఉదయం కార్యక్రమ ముగింపు, తదుపరి తేనీటి విందు వుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన కేటీఆర్ యూకే పర్యటన

* **బీఆర్ఎస్ హయాంలోని తెలంగాణ సక్సెస్ స్టోరిని ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా వివరించిన కేటీఆర్**
* **తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు-అధికారం కంటే మాతృభూమిపైనే తమకు మమకారం ఎక్కువ అని చాటిన కేటీఆర్**
* **లండన్ నుంచి అమెరికా డల్లాస్ కి పయనం**
* **తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాల్లో పాల్గొననున్న కేటీఆర్**




హైదరాబాద్ జూన్ 01(సమయం న్యూస్) : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు యూకే పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయగాథను అద్భుతంగా వినిపించిన కేటీఆర్, అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యూకేలో అడుగుపెట్టిన కేటీఆర్ కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కేటీఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న బీఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఏయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కేటీఆర్ పరామర్శించారు. మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్ ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్న సందేశాన్ని కేటీఆర్ ఇచ్చారు. 28 తేదిన బీఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్ లో సమావేశమైన కేటీఆర్... పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. మలిదశ ఉద్యమకాలంలో తెలంగాణ వాదానికి ప్రతీకగా నిలిచారని ఎన్.ఆర్.ఐ (యూకే)విభాగాన్ని ప్రశంసించారు. బీఆర్ఎస్ హయాంలో 9 ఏండ్ల పాటు జరిగిన తెలంగాణ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారని మెచ్చుకున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ అవినీతి, మోసాలను సోషల్ మీడియాలో బలంగా ఎత్తిచూపుతున్నారన్నారు.అక్కడి ఎన్.ఆర్.ఐ నేతలు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, యూకేలో బీఆర్ఎస్ రజోత్సవ వేడుకలను నిర్వహించడానికి ఒప్పుకున్నారు. అదే రోజు యునైటెడ్ కింగ్ డమ్ తెలుగు బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో సమావేశమైన కేటీఆర్, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి కోసమే తాము పాటు పడుతామన్నారు. కోట్లాది మంది దశాబ్దాల స్వప్నాన్ని నిజం చేసిన తమకు తెలంగాణపై ఉండే ప్రేమ, అభిమానం మరెవరికీ ఉండవని చాటి చెప్పారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం



# క్వాలిఫయర్ 2కు వర్షం అంతరాయం.. మ్యాచ్ రద్దయితే ఎవరికి లాభం?

ఐపీఎల్ ఫైనల్‌లో ఆర్సీబీతో తలపడే జట్టేదో నేడు తేలనుంది. అహ్మదాబాద్ వేదికగా క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో ముంబయి, పంజాబ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు మంగళవారం బెంగళూరుతో ఫైనల్ ఆడనుంది. పంజాబ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభానికి కొన్ని నిమిషాల ముందు చిన్నపాటి వర్షం మొదలైంది. ప్రస్తుతం పిచ్‌ను కవర్లతో కప్పి ఉంచారు. ఒక వేళ క్వాలిఫయర్ 2 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే.. అప్పుడు పంజాబ్ జట్టుకే లాభం. ఎందుకంటే పాయింట్ల పట్టికలో మెరుగ్గా ఉన్న జట్టే ముందుకు వెళ్తుంది. టాప్ 4 రేసును పంజాబ్ మొదటి స్థానంతో.. ముంబయి నాలుగో స్థానంతో ముగించిన విషయం తెలిసిందే. దీంతో పంజాబ్ నేరుగా ఫైనల్ చేరుకుంటుంది. అప్పుడు ముంబయి నిష్క్రమిస్తుంది. ఇక ప్లే



ఆఫ్స్‌లోకి దూసుకొచ్చిన పంజాబ్.. తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఆర్సీబీ చేతిలో చతికిలబడింది. ఓ వైపు బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. మరోవైపు మార్కో యన్‌సెన్, చాహల్ లేని లోటు చాలా స్పష్టంగా కనిపించింది. మరి నేటి మ్యాచ్‌లో ముంబయిని ఎదుర్కోవడానికి ఎలాంటి వ్యూహాలతో జట్టు వస్తుందో చూడాలి. ఇక గుజరాత్‌ను ఓడించి జోరు మీదున్న ముంబయి ఈ మ్యాచ్‌లో కాస్త ఫేవరేట్‌గా కనిపిస్తోంది. అయితే.. శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.

## తమ బలాలపైనే దృష్టి పెట్టాలి.. పంజాబ్‌కు మాజీ కోచ్ సూచన


దాదాపు రెండు నెలలకుపైగా అలరిస్తున్న ఐపీఎల్ తుది దశకు చేరుకుంది. ఆదివారం జరిగే క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ తలపడుతున్నాయి. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌లో ఆర్సీబీని ఢీకొట్టనుంది. మరి అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో విజేత ఎవరు..? అనే దానిపై పలువురు ఇప్పుడే అంచనాలు వేస్తున్నారు. టీమ్‌ఇండియా మాజీ బౌలర్ వరుణ్ అరోన్ పంజాబ్‌కు మద్దతుగా నిలిచాడు. "అహ్మదాబాద్ పిచ్ పంజాబ్‌కు బాగా సెట్ అవుతుందని నేను అనుకుంటున్నాను. రెండు జట్లకూ పిచ్ అనుకూలంగానే ఉన్నప్పటికీ.. పంజాబ్ పరిస్థితుల దృష్ట్యా వారికి కలిసొచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ఆ జట్టు ఎక్కువగా ఓపెనర్లపైనే ఆధారపడుతోంది. శ్రేయస్ అయ్యర్ జట్టు టాప్ 2లో ప్లేఆఫ్స్ రేసును



ముగించింది. దీంతో ఒక మ్యాచ్‌లో అధిక ఒత్తిడిని అనుభవించారు. తదుపరి మ్యాచ్‌లో ఏం చేయాలో.. ఏం చేయకూడదో వారికి తెలుసు. రిక్కీ పాంటింగ్ కూడా కచ్చితంగా భాగమవుతాడని నేను అనుకుంటున్నాను. వారు రీసెట్ అయి.. తాజా మైండ్‌సెట్‌తో తిరిగి వస్తారు. క్వాలిఫయర్ 1 ఓటమి అనంతరం శ్రేయస్ అయ్యర్ చెప్పినట్లు.. వారు మ్యాచ్ మాత్రమే ఓడిపోయారు.. యుద్ధాన్ని కాదు" అని వరుణ్ ఆ జట్టుకు మద్దతుగా నిలిచాడు.

## సినిమా

## హిట్ మూవీ సీక్వెల్.. ఆఫర్ నేనే వదులుకున్నా: ఇలియానా



ఒకానొక సమయంలో దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుని అనంతరం బాలీవుడ్‌లో పలు సినిమాల్లో యాక్ట్ చేశారు నటి ఇలియానా. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉంటోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించారు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు బదులిచ్చారు. ఇందులో భాగంగా ఓ నెటిజన్.. ఆమె నటించిన ఓ హిట్ మూవీ సీక్వెల్ గురించి ప్రశ్నించాడు. దానిపై ఆమె స్పందించారు. సీక్వెల్‌లో నటించే అవకాశం తొలుత తనకే వచ్చిందని.. కాకపోతే తానే దానిని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. "మేడమ్.. 'రైడ్ 2' సినిమాలో మీరెందుకు నటించలేదు? మీ కమ్‌బ్యాక్ ఎప్పుడు ఉంటుంది?" అని నెటిజన్ అడగ్గా.. "సినిమాలను నేనెంతో మిస్ అవుతున్నా. నాక్కూడా ఆ సినిమాలో భాగం కావాలనిపించింది. 'రైడ్' నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. మాలిని పాత్రలో మరోసారి ఒదిగిపోవాలనుకున్నా. మా దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా, నటుడు అజయ్ దేవ్‌గణ్‌తో కలిసి వర్క్ చేయాలని నాక్కూడా ఉంది. నిజం చెప్పాలంటే, సీక్వెల్ తెరకెక్కించాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కాకపోతే, అదే సమయంలో నాకు బాబు పుట్టాడు. దానివల్ల నా ప్రాధాన్యతలు మారిపోయాయి. 'రైడ్ 2' ప్రమోషన్స్‌లో వాణి కపూర్ ఎంతో యాక్టివ్‌గా పాల్గొన్నారు. ఈ పాత్రకు ఆమె కూడా ప్రత్యేకతను తీసుకువచ్చే ఉంటుందని నమ్ముతున్నా" అని ఇలియానా చెప్పారు.



### 'శుభం' ఓటీటీ స్ట్రీమింగ్ డేట్‌ఫిక్స్

టాలీవుడ్‌స్టార్ హీరోయిన్‌సమంత నిర్మాతగా వ్యవహరించిన ఫస్ట్‌మూవీ 'శుభం'. హర్షిత్ మల్లిరెడ్డి, శ్రీయ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులుకీలక పాత్రల్లో నటించారు. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సినిమా బండి ఫేం ప్రవీణ్ కండ్రేగుల ఈచిత్రానికి దర్శకత్వం వహించాడు. మే 9న థియేటర్‌లో విడుదలైన ఈ మూవీ హారర్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చి మంచి సక్సెస్‌ని అందుకుంది. తాజాగా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా జూన్ 13 నుంచి స్ట్రీమింగ్‌కాబోతున్నట్లు మూవీ టీం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ కొత్త పోస్టర్ విడుదల చేసింది. 'కథ ఆరంభం'.. 'చచ్చినా చూడాల్సిందే' అంటూ ఫన్నీ క్యాప్షన్‌ను జోడించింది.

## 'స్క్విడ్ గేమ్ 3' ట్రైలర్ రిలీజ్

నెట్ ఫ్లిక్స్ వేదికగా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వెబ్ సిరీస్ స్క్విడ్ గేమ్. కొరియన్ భాషలో హ్వాంగ్ డాంగ్ హ్యుక్ తెరకెక్కించిన ఈ సిరీస్ నుంచి ఇప్పటికే రెండు సీజన్‌లు రాగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి. ఫస్ట్ సీజన్ ను కేవలం 28 రోజుల్లోనే 11 కోట్ల మంది చూశారు. ఇక గతేడాది 2వ సీజన్ రాగా.. ఇది కూడా రికార్డు వ్యూస్‌ను అందుకుంది. ఇక ఇప్పుడు తాజాగా సీజన్3 కూడా రాబోతుంది. ఈనెల 27 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈనేపథ్యంలో మూవీ టీం సర్వైవల్ థ్రిల్లర్ హర్రర్ సిరీస్ 'స్క్విడ్ గేమ్' సీజన్3 ట్రైలర్ విడుదల చేసింది. ఆసక్తికరమైన గేమ్‌లు, ప్రాణాలు కాపాడుకుంటూ క్యాష్ ప్రైజ్ కోసం కంటెస్టెంట్లు చేసే పోరాటాలు, వారి భావోద్వేగాలు ఈ సిరీస్ లో ఆకట్టుకుంటాయి. తమపై దాడికి యత్నించిన హీరోను గేమ్ ని



ర్వాహకులు ఎందుకు చంపకుండా వదిలేశారు? అతడిని తిరిగి గేమ్‌లో ఎలా భాగం చేశారనేది ఆసక్తికరంగా ఉండనుంది. ఈ ఆటకు ఎలాగైనా ముగింపు పలకాలనే లక్ష్యంతో ఉన్న షియెంగ్ జీ హున్.. ఫ్రంట్‌మ్యాన్‌ను అంతం చేశాడా.. లేదా అనేది ఈ సీజన్‌లో చూపనున్నారు.

## మేమేమన్నా ఆట బొమ్మలమా?



'అలా మొదలైంది'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన మలయాళ కుట్టి నిత్యామీనన్. ఆ తర్వాత నితిన్, ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలతో కూడా జతకట్టి మెప్పించింది. అలాగే తమిళ, మలయాళంలోనూ అనేక సినిమాల్లో నటించింది ఈ చిన్నది. టాలెంట్ ఉంటే చాలు హీరోయిన్‌గా రాణించవచ్చని నిరూపించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ఇక ఎప్పటి నుంచో ఊరిస్తూ వస్తోన్న జాతీయ అవార్డును 'తిరు'(తిరు చిట్రంబళం)చిత్రానికి గాను అందుకుని సత్తా చాటింది. తాజాగా నిత్య మరోసారి ధనుష్ సరసన నటించిన ఇడ్లీ కడై చిత్రం త్వరలో విడుదలకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం విజయ్ సేతుపతికి జంట గా తలైవన్ తలైవి చిత్రంలో నటిస్తోంది. కాగా.. కొద్ది రోజుల క్రితం నిత్యా మీనన్ ఓ ఈవెంట్‌కి వెళ్లింది. అక్కడ ఓ అభిమాని ఆమెకు షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు ప్రయత్నించాడు. కానీ ఈము ద్దుగుమ్మ అతనికి నమస్కారం చేసి తనకు జలుబు ఉందని చెప్పి వెళ్లిపోయింది. ఆ తర్వాత వేదికపై ఉన్న నటుడిని కౌగిలించుకుని చేయి ఇచ్చింది. ఈ వీడియోని షేర్ చేస్తూ నిత్యామీనన్‌ను నెటిజన్స్ ట్రోల్ చేశారు. ఈనేపథ్యంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్లు చేసింది. ఇందులో ఈ బ్యూటీ నటీమణుల కష్టాల గురించి ప్రస్తావించింది. 'చాలా మంది పురుషులు నటీమణులను ఈజీగా టచ్ చేయవచ్చని అనుకుంటారు. మేము ఏ కార్యక్రమంలో పాల్గొన్నా.. కరచాలనం అంటూ ఎగబడతారు. అదే సాధారణ మహిళలను షేక్‌హ్యాండ్ అడుగుతున్నారా ? అలా ఈజీగా టచ్ చేయడానికి మేమేమన్నా ఆట బొమ్మలమా? అంటూ నిత్యామీనన్ ప్రశ్నించింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



మీనాక్షి చౌదరి ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక అందమైన చిత్రాన్ని షేర్ చేసింది, అది అందరి దృష్టిని ఆకర్షించింది.

## నేనెన్నడూ భయపడలే

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎమర్జెన్సీ' మూవీలో చివరిగా కనిపించిన బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ఎంపీగా ఉన్న కంగనా.. ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉంది. అయితే ఎప్పటికప్పుడు పార్లమెంట్, తన సొంత నియోజకవర్గం, సొంత రాష్ట్రంలో దిగిన ఫొటోలను నెటిజన్లతో పంచుకుంటూ సోషల్‌మీడియాలోనూ యాక్టివ్‌గానే ఉంటుంది. కాగా.. సినీ ఇండస్ట్రీలో ఏజ్ టాపిక్ ఏదోరకంగా నడుస్తూనే ఉంటుంది. ముఖ్యంగా హీరోయిన్ల కెరీర్ విషయంలో ఇది పెద్ద ప్రభావమే చూపిస్తుంటుంది. అయితే తాజాగా ఈ విషయంపై కంగనా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'ఆధ్యాత్మిక భావన నిండిన నా మనసు ఎన్నడూ వయసు గురించి భయపడలేదు. కానీ నా చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తులు తెల్లజుట్టు చూడగానే.. భయపడిపోయి, కలర్ స్ప్రేలు వాడుతారు. ఈ ఏజ్ ప్రభావం లేని ప్రదేశంలో ఉండటం సంతోషంగా ఉంది. వయసు పెరగడం కూడా ఓ ఆనందమే. సినీ ఇండస్ట్రీలో కంటే రాజకీయాలు వృద్ధ మహిళ పట్ల దయతో ఉంటాయని అనుకుంటున్నారా..? నా సమాధానమైతే అవుననే' అంటూ ఇన్‌స్టా స్టోరీలో ఒక పోస్టు పెట్టింది. దీనికి పెద్దగా మేకప్‌లేకుండా దిగిన ఫొటోలను షేర్ చేసింది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.